మతోన్మాదుల ఆగడాలను అరికట్టాలి

• అంబేద్కర్ మనుమడు రాజారత్న అశోక్ అంబేద్కర్ • కోనసీమకు అంబేద్కర్ పేరే పెట్టాలి • విజయవాడలో నీలి మార్చ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జిల్లాల విభజన అనంతరం ఏర్పాటు చేసిన కోనసీమకు అంబేద్కర్ జిల్లా అని మాత్రమే పేరు పెట్టాలని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, అంబేద్కర్ మనుమడు రాజారత్న అశోక్ అంబేద్కర్ అన్నారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా దళితులను దోచుకోవడం తప్ప మరొకటి లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ జిల్లాను కొనసాగించాలని, అమలాపురం అరాచకంలో పాల్గొన్న వారిని అరెస్టు చేయాలని, మతోన్మాదుల ఆగడాలను అరికట్టాలని కోరుతూ బుధవారం విజయవాడలో 18 దళిత సంఘాల ఆధ్వర్యాన నీలి మార్చ్ నిర్వహించారు. పడవలరేవు సెంటర్ నుంచి ఫుడ్ జంక్షన్ వరకూ సాగిన ఈ యాత్రలో పెద్దఎత్తున దళిత ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో రాజారత్న అశోక్ అంబేద్కర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ కోనసీమ జిల్లాను అంబేద్కర్ జిల్లాగానే ప్రకటించాలని కోరారు. పేరును వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగిన నిందితులను ఎన్‌ఐఎ ఆధ్వర్యాన విచారించడంతోపాటు వారి ఆస్తులను జప్తు చేయాలని కోరారు. గతంలో చంద్రబాబు నాయుడు దళితుల పట్ల ఇలాగే ప్రవర్తించి అధికారం కోల్పోయారని, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి కూడా అదే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దళితులకు న్యాయం జరగాలంటే వారే అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. పీపుల్స్ రిపబ్లికన్ పార్టీ ఎమ్మెల్సీ జోగేందర్ కవాడి మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని జిల్లాలు ఏర్పాటు చేసిన సమయంలోనే అంబేద్కర్ జిల్లాను ప్రకటిస్తే సమస్య వచ్చేది కాదన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ.. దళితుల విషయంలో ప్రభుత్వం అనేక సమస్యలు సృష్టిస్తోందని అన్నారు. దళితవాడల్లో ఉంటేనే కరెంటు ఉచితమనే నిబంధన పెట్టడం సరైంది కాదని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకోవాల్సిందిపోయి వారిని వేధించడంపైనే ప్రభుత్వం దృష్టి సారిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని, నివారణకు ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదని అన్నారు. వారికి సంబంధించిన కమిటీలూ ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనసీమకు అంబేద్కర్ పేరు కొనసాగించాలని కోరారు. ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవరును హత్యచేసిన తరువాత దాన్ని పక్కదారి పట్టించేందుకు ఇటువంటి ఘర్షణలకు దిగిందని వివరించారు. దోషులపై ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు పెట్టాలని, కఠినంగా శిక్షించాలని కోరారు. మాల మహానాడు అధ్యక్షులు మల్లెల వెంకట్రావు, కార్యదర్శి తుమ్మల ఫ్రాంఛెస్ మాట్లాడుతూ.. ప్రపంచంలో 40 దేశాల్లో అంబేద్కర్ పేరుమీద నిర్మాణాలు ఉన్నాయని, జమైకా దేశంలో ఒక ప్రాంతానికి ఆయన పేరు పెట్టారని అన్నారు. రాష్ట్రంలో ఒక్క జిల్లాకు ఆయన పేరు పెట్టడాన్ని ఎందుకు రాజకీయం చేస్తున్నారని ప్రశ్నించారు. సభకు అధ్యక్షత వహించిన సమత సైనిక దళ్ అధ్యక్షులు పాలేటి మహేశ్వరరావు మాట్లాడుతూ.. దళితులకు రాజ్యాధికారం ద్వారానే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని వివరించారు. మాలమహాసభ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు, డిహెచ్‌పిఎస్ నాయకులు కరవది సుబ్బారావు, ఎం రామకృష్ణ, మట్టా ఝాన్సీ, కిరణ్‌రాజు, అన్నవరపు కిషోర్, జి నటరాజు, దయా రమాదేవి, పి మురళీకృష్ణ తదితరులు మాట్లాడారు.

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి-రేగిడి (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా రేగిడి మండలంలో వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి చెందింది. లక్ష్మీపురం పంచాయతీ పరిధి అక్కన్న అగ్రహారం గ్రామానికి చెందిన చింతాడ ఆనంద (55) బుధవారం ఉపాధి పనులు చేస్తుండగా వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురయింది. పక్కనే ఉన్న కాలువలో పడి అక్కడికక్కడే మృతి చెందింది. ఎప్పటిలాగే తోటి కూలీలతో కలిసి ఛానల్‌లో పిచ్చిమొక్కలు, మట్టి తొలగింపు పనులు చేస్తుండగా ఈ ఘటన జరిగింది. తోటి కూలీలు ఆమె వద్దకు వచ్చేసరికి అప్పటికే మృతి చెందింది. మతురాలికి భర్త నరసయ్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. అక్కడే ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ఎంపిడిఒ రఘునాథ చారి, ఎపిఒ ఎస్.హరినాథ్‌కు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి ఎపిఒ చేరుకొని మృతికి కారణాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ కెంబూరు వెంకటేశ్వరరావు పరామర్శించి వారికి సానుభూతి వ్యక్తం చేశారు.

బిజెపితో అంటకాగడం మానుకోవాలి

• జనసేన, వైసిపి, టిడిపిలకు పి.మధు సూచన

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్ (కాకినాడ జిల్లా)

ఎపికి ప్రత్యేక హోదా, పరిశ్రమలు, రైల్వే జోన్, కడప ఉక్కు, లోటు బడ్జెట్, అదనపు నిధులు ఇవ్వకుండా తీరని ద్రోహం చేస్తోన్న బిజెపితో అంటకాగే పద్ధతికి జనసేన పార్టీ, వైసిపి, టిడిపి స్వస్తి చెప్పాలని సిపిఎం మాజీ ఎంపి పి.మధు అన్నారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో బుధవారం ఆయన పర్యటించారు. అనంతరం భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. మూడేళ్ల వైసిపి, ఎనిమిదేళ్ల బిజెపి పాలనలో రాష్ట్రం ఏ మాత్రమూ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు చేయకుండా బిజెపి మోసం చేస్తోందని తెలిపారు. సొంత ప్రయోజనాల కోసం బిజెపికి జనసేన పార్టీ, వైసిపి, టిడిపి కొమ్ము కాయడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ఆ పార్టీలు బిజెపికి మద్దతు ఇవ్వడం మానుకోవాలని సూచించారు. పంచాయతీలకు, స్థానిక సంస్థలకు కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లించడం వల్ల స్థానిక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని తెలిపారు. సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలోని తాగునీటి సమస్యను సత్వరం పరిష్కరించకుంటే అన్ని రాజకీయ పార్టీలనూ కలుపుకొని సామర్లకోట బంద్ నిర్వహిస్తామని మధు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కరణం ప్రసాదరావు పాల్గొన్నారు.

రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

• దక్షిణ కోస్తాకు భారీ వర్ష సూచన

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉత్తర దక్షిణ ద్రోణి బీహార్ నుంచి దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా సముద్రమట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉందని, రాగల 48 గంటల్లో ఎపిలోని దక్షిణ కోస్తాలో రెండు నుంచి మూడు చోట్ల భారీ వర్షాలు, రాయలసీమలో కొద్దిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు సంభవించే అవకాశాలున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం బుధవారం రాత్రి వెల్లడించింది. కోస్తాలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు అవకాశం ఉందన్నారు. నైరుతి రుతుపవనాలు మరాఠ్వాడాలోని పలు ప్రాంతాలు, మొత్తం కర్ణాటక, రాయలసీమ, తమిళనాడు, కోస్తా ఆంధ్రాలోని కొన్ని ప్రాంతాలు, వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోకి బుధవారం పూర్తిస్థాయిలో ప్రవేశం చాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రాబోయే రెండు మూడు రోజుల్లో విదర్భ, తెలంగాణలోని కొన్ని ప్రాంతాలు, ఎపిలోని మిగిలిన ఉత్తర కోస్తా తదితర ప్రాంతాలు, పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతం, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలు, గంగానది పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, మొత్తం ఉప హిమాలయన్ పశ్చిమ బెంగాల్, బీహార్‌లోని పలు చోట్లకు రుతుపవనాలు ముందుకు సాగడానికి అనువైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయని తెలిపారు.

కేంద్ర పథకాల అమలు తీరు బాగుంది

• కేంద్ర మంత్రి మురుగన్

ప్రజాశక్తి కాకినాడ

సత్వరాభివృద్ధి, సర్వజన వికాసం లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలు కాకినాడలో అమలవుతున్న తీరు బాగుందని కేంద్ర సమాచార, ప్రసార, మత్స్య, పశుసంవర్ధక సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ తెలిపారు. కాకినాడ జిల్లాలో కేంద్ర మంత్రి మురుగన్ రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం స్థానిక రాజా ట్యాంక్ వద్ద ఉన్న స్మార్ట్ సిటీ కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. కుళాయి చెరువు ఆవరణలో నిర్మించిన పింక్ టాయిలెట్‌ను తిలకించారు. 36వ డివిజన్ దుగ్గిరాల వీధిలో వార్డు సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయం ద్వారా ప్రజలకు కల్పిస్తున్న సేవలు, దిశా మొబైల్ యాప్ పనితీరు గురించి సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 31వ వార్డు రెల్లిపేటలోని అర్బన్ హెల్త్ వెల్నెస్ సెంటర్‌ను సందర్శించి ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం క్రింద ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించేందుకు అన్ని జిల్లాల్లో కేంద్ర మంత్రులు పర్యటిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా తాను కాకినాడ జిల్లాకు వచ్చానని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, కాకినాడ ఎంపి వంగా గీత, కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం (ఫైల్)



ములికి ప్రసాద్ (ఫైల్)

పిడుగుపాటుకు ముగ్గురు మృతి

మరో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - ఆమదాలవలస/ సరుబుజ్జిలి

వేర్వేరు చోట్ల పిడుగుపాటుకు ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. శ్రీకాకుళం జిల్లాలోని బుధవారం చోటు చేసుకొన్న ఈ ఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు.. సరుబుజ్జిలి మండలం చిగురువలస గ్రామానికి చెందిన ముద్దాడ పద్మనాభం (60), నేతింటి గోవిందరావు (34), గోవిందరావు భార్య శ్రీదేవి, దుంగ లక్ష్మణరావు తమ పొలం గట్లను చదును చేసుందుకు పొలానికి వెళ్లారు. ఉదయం 10 గంటల సమయంలో వర్షం కురవడంతో ఇంటికి పయనమయ్యారు. మార్గం మధ్యలో వారిపై పిడుగుపడింది. సహ రైతులు వారిని 108లో ఆస్పత్రికి తరలించగా అప్పటికే గోవిందరావు, పద్మనాభం మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శ్రీదేవి, లక్ష్మణరావును మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రికి తరలించారు. పద్మనాభంకు భార్య చిన్నమ్మడు, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. గోవిందరావు శ్రీదేవి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు.



గోవిందరావు

సారవకోట మండలం బద్రి పంచాయతీ ఉప్పరపేటకు చెందిన ములికి ప్రసాద్(45) తన పొలంలో ఆరబెట్టిన నవ్వు చేను కుప్పలు పెడుతున్నారు. ఒక్కసారిగా కురిసిన వర్షంతో పాటు పిడుగుపాటుకు గురై మృతిచెందాడు. ప్రసాద్‌కు భార్య దుర్గమ్మ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

జీవ వైవిధ్యంతోనే మానవ మనుగడ

• రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ నళినీమోహన్

ప్రజాశక్తి - ఏలూరు

జీవ వైవిధ్యంతోనే మానవ మనుగడ సాధ్యమని రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్, రాష్ట్ర జీవవైవిధ్య మండలి సభ్యులు డాక్టర్ డి.నళినీమోహన్ తెలిపారు. ఏలూరు కలెక్టరేట్‌లో జీవవైవిధ్య పరిరక్షణపై బుధవారం అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో నళినీమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భూమిపై వృక్షాలు, సముద్రజీవులు, జీవరాశులు, సూక్ష్మజీవులు మనుగడ సాగిస్తున్నాయని, పర్యావరణ పరిరక్షణలో ఒక్కో జీవికి ఒక్కో పాత్ర ఉంటుందని తెలిపారు. ప్రస్తుత కాలుష్యపూరిత జీవన విధానాల కారణంగా వీటిలో కొన్ని జీవజాతులు అంతరించే దశకు చేరుకుంటున్నాయని, ఇది ఆందోళన కలిగించే విషయమని అన్నారు.

ఈ పరిస్థితుల్లో జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులు కావాలని సూచించారు. మానవ మనుగడ సక్రమంగా సాగాలంటే జీవ వైవిధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దీనికోసం జీవ వైవిధ్య సంరక్షణ చట్టాన్ని 2002 నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. అడవుల్లో ఎన్నో ఔషధ మొక్కలు ఉంటాయని, అడవులను పరిరక్షించడంతోపాటు ప్రతిఒక్కరూ విధిగా ఔషధ మొక్కలు నాటాలని కోరారు. ఈ సందర్భంగా జీవ వైవిధ్య పరిరక్షణ ఆవశ్యకతపై రూపొందించిన లఘు చిత్రం ప్రదర్శించారు. సదస్సులో జాయింట్ కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జెడ్‌పి సిఇఒ రవికుమార్, డిఆర్‌డిఎ పిడి కె.శ్రీనివాస్, అటవీ శాఖాధికారులు యశోదాబాయ్, తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ డి.నళినీమోహన్

అరకు ఎమ్మెల్యేకు చుక్కెదురు

• రసాభాసగా మారిన గడప గడపకు ప్రభుత్వం

• భూ కబ్జాపై న్యాయ పోరాటం చేస్తామంటున్న బాధితులు

ప్రజాశక్తి -అరకులోయ రూరల్,(అల్లూరి సీతారామరాజు జిల్లా)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం అరకులోయ మండలం మాడగడ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణకు చుక్కెదురైంది. సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, అధికారులతో కలిసి గ్రామంలో పర్యటిస్తుండగా తమ భూములను లాక్కున్నారని ఎమ్మెల్యే కండువాను భూబాధిత మహిళలు లాగివేశారు. ప్రజా ప్రతినిధులు సర్ది చెప్పే ప్రయత్నాలు చేసినా గ్రామస్తులు ఊరుకోలేదు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంటుందని భావించిన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని అర్ధాంతరంగా ముగించి వెనుతిరిగారు.

ఏమిటీ భూసమస్య

మాడగడ గ్రామానికి చెందిన గోమంగి మధుసూదన్, వారి కుటుంబాలకు చెందిన సర్వే నెంబర్ 82లోని ఐదు ఎకరాల 72 సెంట్లు భూములకు తప్పుడు రికార్డులను సృష్టించి ఎమ్మెల్యే ఫాల్గుణ అక్రమంగా లాక్కున్నారని భూ బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ భూ సమస్యపై ఫిబ్రవరి 28వ తేదీన అరకులోయ తహశీల్దార్ కార్యాలయంలో ఈ భూ వివాదంపై ధర్నా, రాస్తారోకో నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశామని, స్పందన కార్యక్రమంలో ఐటిడిఎ పిఒకూ వినతి పత్రం అందజేశామని వారు చెప్పారు. అధికారుల వద్ద నుంచి ఎటువంటి స్పందనా రాకపోవడంతో గ్రామంలోకి వెళ్లిన ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణను బాధితులు అడ్డుకుని నిలదీశారు. సమస్య పరిష్కారానికి న్యాయ పోరాటం చేస్తామని బాధిత కుటుంబాలు స్పష్టంచేశాయి.



ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మెడలోని కండువాను లాగేస్తున్న బాధిత కుటుంబానికి చెందిన మహిళ

డిసిఐకి రూ.250 కోట్ల కాంట్రాక్టు

• జెఎన్‌పిటి నుంచి మెయింటెనెన్స్ పనులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ హెచ్‌బికాలనీలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ) రూ.250 కోట్ల మెయింటెనెన్స్ కాంట్రాక్టును జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు ట్రస్ట్ నుంచి తాజాగా సాధించింది. నాలుగు మేజర్ పోర్టుల కన్సార్టియం కింద 73.47 శాతం షేర్లతో డిసిఐ ప్రభుత్వ రంగంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. మేజర్ పోర్టులు, మైనర్ పోర్టులు, హార్బర్‌లలోనూ, ఇండియన్ నేవీకి ప్రాథమికమైన డ్రెడ్జింగ్ సేవలను అందించడం లోనూ డిసిఐ దేశంలోనే కీలక పాత్ర పోషిస్తోంది. డిసిఐ కార్యకలాపాలతో విదేశీ వాణిజ్యం సముద్రం ద్వారా నిర్వహించేందుకు మార్గం సుగమం అవుతోంది. ఈ నేపథ్యంలో దేశంలోని ముంబయి జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు అథారిటీ (జెఎన్‌పిటి) నుంచి 20 మిలియన్ క్యూబిక్ మీటర్ నేవిగేషన్ చేసేందుకుగానూ రూ.250 కోట్ల కాంట్రాక్టు డిసిఐకి దక్కింది.

కేంద్ర షిప్పింగ్ మంత్రిత్వ శాఖ 2021 లోనే మేజర్ పోర్టుల ప్రాధాన్యత, సహకారాన్ని డిసిఐకి మెయింటెనెన్స్ పనుల రీత్యా ఇచ్చేందుకు నిర్ణయించింది. తాజాగా మంజూరైన ఈ రూ.250 కోట్ల కాంట్రాక్టుతో 2022-2023 ఆర్థిక సంవత్సరంలో రూ.1000 కోట్ల టర్నోవర్‌ను సాధించే దిశగా డిసిఐ ముందుకు సాగుతోంది.

మాట్లాడుతున్న ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం రమణ

శ్రీశ్రీకి ఘన నివాళి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

మహాకవి శ్రీశ్రీ వర్ధంతి కార్యక్రమాన్ని విశాఖలోని ఆర్‌కె బీచ్ రోడ్డులో సాహితీ స్రవంతి, ప్రజా నాట్య మండలి ఆధ్వర్యాన బుధవారం నిర్వహించారు. శ్రీశ్రీ విగ్రహానికి నాయకులు, కళాకారులు, రచయితలు పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం రమణ మాట్లాడుతూ సామాజిక, విప్లవ కవిగా సమాజంపై శ్రీశ్రీ తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన మార్గంలో యువ కవులు, కళాకారులు నడిచి దేశాన్ని మేల్కొలపాలన్నారు. ప్రజలను చైతన్యం చేసే రచనలు చేయాలని, కళారూపాలు ప్రదర్శించాలని అన్నారు. అనంతరం సాహితీ స్రవంతి జిల్లా నాయకులు ఫ్రాన్సిస్, ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు దండు నాగేశ్వరరావు, కార్యదర్శి ఎం.చంటి, సీనియర్ నాయకులు అరుణ్‌జీ మాట్లాడారు. కవులు శేఖరమంత్రి ప్రభాకర్, అప్పలరాజు, చిన్న సూర్యనారాయణ, సుజాత మూర్తి, వై.అప్పారావు, ఆనందశర్మ, శ్యాంసుందర్, కవల, గరిమెళ్ల నాగేశ్వరరావు, స్వతంత్ర కుమార్ తమ కవితలను వినిపించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు పాల్గొన్నారు

కోలుకోని రూపాయి

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజు రోజుకు వెలవెల పోతోంది. బుధవారం సెషన్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 77.99 వద్ద ప్రారంభమై.. ఇంతక్రితం రోజు ముగింపునతో పోల్చితే మరో 13 పైసలు పతనమై 78.17కు పడిపోయింది. అధిక చమురు ధరల పెరుగుదలకు తోడు విదేశీ నిధులు తరలిపోవడం రూపాయిని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నాయి. భారత స్టాక్ మార్కెట్లు వరుస పతనం, ఎఫ్ఐఐలు తరలిపోవడం, డాలర్‌కు డిమాండ్ పెరగడం తదితర అంశాలు రూపాయిని బలహీనపర్చుతున్నాయి.

ANGEL ONE LIMITED

Regd. Off: G-1, Akruti Trade Centre, MIDC, Road No. 7, Andheri (E), Mumbai-93.
SEBI Registration No (Stock Broker): INZ000161534

PUBLIC NOTICE

TRADE NAME	AP NAME	NSE REG NO. CM	NSE REG NO. FO	REGD ADDRESS OF AP
PAMIDIPALLI SANDHYARAO	PAMIDIPALLI SANDHYARAO	AP0397 301881	AP0397 301881	2-58 Kammavari Street Rayavaram Mandalam Someswaram Someswaram East Godavari Kammavari Street East Godavari 533261 Andhra Pradesh

This is to inform/confirm that we have discontinued our Business Relations with the above mentioned Authorized Persons. Clients and General Public are warned against Dealing in with them in his/their capacity as our Authorized Persons and we hereby confirm that we will not be liable in any manner for any consequence of such dealings/deals.
Clients are requested to contact our centralized desk 022-3355 1111/4218/5454 or email us to support@angelbroking.com.

For ANGEL ONE LTD
Sd/-
Date : 16.06.2022
Place : Andhra Pradesh
Authorised Signatory

ICICI Home Finance

కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి, డాక్టర్. ఎన్.వి. రమేష్ కాంప్లెక్స్, 13-1, 54, మెయిన్ రోడ్డు, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్దతిన" మరియు "ఏది ఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ద వారసులు. లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	చెకూరి వి. రావు (రుణగ్రహీత) చెకూరి అనురాధ (సహ-రుణగ్రహీత) లోను ఖాతా నం. NHKKN00001269153	ఎస్.నెం. 890పి, ప్లాట్ నెం. 85, శ్రీ వెంకట అనూష క్రూసిబ్లెస్ ఇండస్ట్రీస్, ఎపిఐఐసి లిమిటెడ్ లాలా పెద్దపురం గ్రామం, పెద్దపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా, పిన్‌కోడ్: 533437	రూ. 54,14,219/- (7-జూన్-2022 నాటికి)	Rs. 1,60,05,500/- / Rs. 16,00,550/-	28th June, 2022 11:00 AM-03:00 PM	30th June, 2022 02:00 - 03:00 PM

మా వేలం ఏజెన్సీ ఆక్షన్ టైగర్ వెబ్‌సైట్ (URL Link-https://sarfaesi.auctiontiger.net/EPROC/) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. జూన్ 29, 2022న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్న్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి, డాక్టర్. ఎన్.వి. రమేష్ కాంప్లెక్స్, 13-1, 54, మెయిన్ రోడ్డు, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001 లేదా జూన్ 29, 2022న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి, డాక్టర్. ఎన్.వి. రమేష్ కాంప్లెక్స్, 13-1, 54, మెయిన్ రోడ్డు, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001 లేదా జూన్ 29, 2022న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి కాకినాడ వద్ద చెల్లించాలి. తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది: జూన్ 16, 2022
ప్రదేశం: తూర్పు గోదావరి

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

DCB BANK

నమోదిత కార్యాలయం: 601 & 602, పెనిన్సుల బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్ ఎ, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400 013

బహిరంగ ప్రకటన

అభరణాల వేలం కమ్ నోటీసు అహ్వానించుట

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు డిసిబి బ్యాంక్ లిమిటెడ్ నుండి అభరణాలు ఎదురుగా వారిచే పొందిన రుణసౌకర్యాలు మొత్తం బకాయిలు చెల్లించుటకు నోటీసులు జారీచేయబడినాయి. మొత్తం బకాయిలు చెల్లించుటలో వారు విఫలమైన కారణంగా తాకట్టుపెట్టిన అభరణాల వేలం నిర్బంధంగా మేము నిర్వహిస్తున్నాము. డిసిబి బ్యాంక్ లిమిటెడ్ ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా(లు) తొలగించుట/వేలం తేది(లు) మార్చే అధికారం కలదు. 23.06.2022 మరియు 24.06.2022 ఉ.11.00 నుండి మ.02:00 గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా వేలం ఆన్‌లైన్‌లో నిర్వహించబడును.

క్ర సం	ఖాతాదారుని ఐడి	ఖాతాదారుని పేరు	ప్రాంతం/ ప్రదేశం
1	102680772	పువ్వల నాగరాజు	ఆకివీడు
2	102286353	తుమ్మపల మాధవి	అనకాపల్లి
3	101941549	రెడ్డిపల్లి సుగుణ	చిట్టివలస
4	103201445	తిరుమల రెడ్డి వీర రెడ్డి	గుంటూరు
5	103141468	పన్నూరి వెంకట శివకుమార్	గుంటూరు
6	103015358	ఎర్రబోతుల సురేంద్రరెడ్డి	గుంటూరు
7	102868200	కమత్ సురేఖ	గుంటూరు
8	102866706	చింతకుంట్ల నరసింహా	గుంటూరు
9	102804096	షేక్ కరీమ్ సాహెబ్	గుంటూరు
10	102750773	ఆర్. కిరణ్ కుమార్	గుంటూరు
11	102616815	చోడవరపు మోనిక శ్రీ	గుంటూరు
12	102428670	నడింపల్లి శివ రామకృష్ణ	గుంటూరు
13	101489307	మనుకొండ రాజశేఖర రెడ్డి	గుంటూరు
14	102804139	షేక్ నగీన్ బాషా	గుంటూరు
15	102794491	సదె అవినాష్	కాకినాడ
16	102569300	తిరుమల శెట్టి వీర వెంక	కాకినాడ
17	102174583	పుట్ల కృష్ణ	కాకినాడ
18	101999452	పద్మ తుము	కాకినాడ
19	101999447	వీరవల్లి లక్ష్మీ	కాకినాడ
20	101541698	శ్రీరామ్ వీర వెంకట సత్య	కాకినాడ
21	102867284	రామకృష్ణ ఉన్నం	నల్లపాడు
22	102809156	ఇప్పల చిన్న వెంకట రెడ్డి	నల్లపాడు
23	102808487	ఇప్పల హరి కిరణ్ రెడ్డి	నల్లపాడు
24	102887507	గొర్ల దుర్గా అశోక్ కుమార్	పాయకారావు పేట
25	102867297	దాదల సునీల్ కుమార్	పాయకారావు పేట
26	102771287	దేసు వీరభద్ర శివకు	పాయకారావు పేట
27	101961523	గోసాల సత్య రామకృష్ణ	పాయకారావు పేట
28	101876560	కడిమిసెట్టి నిర్మల	పాయకారావు పేట
29	103726679	కొవ్వాలి దుర్గా ప్రసాద్	రాజమండ్రి
30	103628717	వసిరెడ్డి శ్రీనివాస్	రాజమండ్రి
31	103614681	పల్లికిల ప్రశాంత్ కుమార్	రాజమండ్రి
32	103551066	వల్లభశెట్టి శివ మనిక	రాజమండ్రి
33	102890287	అమలకొట శ్రీనివాస్	రాజమండ్రి
34	102886133	ఆకుల శిరీష	రాజమండ్రి
35	102871919	కొనతం శ్రీనివాస మనిక	రాజమండ్రి
36	102871729	పెకెటి వెంకట స్వామి	రాజమండ్రి
37	102871646	గగ్గర అమరేంద్ర భార్గవ్	రాజమండ్రి
38	102870892	కొల్లి ఎస్.వి. శ్రీకాంత్	రాజమండ్రి
39	102866780	మల్లిడి చంటి రెడ్డి	రాజమండ్రి
40	102864630	శీలం విశ్వేశ్వరరావు	రాజమండ్రి
41	102842026	ఏమని లక్ష్మీ సుధాకర్	రాజమండ్రి
42	102835401	అత్తి కోట దుర్గారావు	రాజమండ్రి
43	102833265	పేట శివ రామకృష్ణ	రాజమండ్రి
44	102825961	చింతలపుడి లీల మనిక్	రాజమండ్రి
45	102801629	వల్లిమిరెడ్డి సత్యనారాయణన్	రాజమండ్రి
46	102784912	బొర్ర వీరభద్ర శేఖర్	రాజమండ్రి
47	102784368	పచ్చిపులుసు రాంబాబు	రాజమండ్రి
48	101786012	కడవల సోమరాజు	రాజమండ్రి
49	101537680	తోకల నాగేశ్వరరావు	రాజమండ్రి
50	101475987	మట్ట దుర్గార్జున	రాజమండ్రి
51	102830021	నమల ఉమ మహేశ్వరరాజు	రాజమండ్రి
52	102072568	నల్ల శ్రీరామకృష్ణ	రాజమండ్రి
53	101748371	చింతకుంట రాజనీష్ రెడ్డి	రాజమండ్రి
54	102917640	లింగాల విజయ రాఘవ	విజయవాడ
55	102911442	మొలబంటి శివ నాగరాజు	విజయవాడ
56	102910449	తమ్మిసెట్టి శ్రీ లక్ష్మీ	విజయవాడ
57	102900280	రాయపుడి వెంకట రత్నం	విజయవాడ
58	102899948	పెద్దముని ధరణి	విజయవాడ
59	102887596	మహమ్మద్ కరీషా	విజయవాడ
60	102883949	జంప హేమంత్ కుమార్	విజయవాడ
61	102883948	కనజం నాగ శివ కుమార్	విజయవాడ
62	102875607	బండారు శివ నాగరాజు	విజయవాడ
63	102875194	శిరిపురపు రాధాకృష్ణ	విజయవాడ
64	102867124	తోటపల్లి రామేశ్వరి	విజయవాడ
65	102805853	చీమల సాయి సందీప్	విజయవాడ
66	102802295	చిల్ల నాగరాజు	విజయవాడ
67	102657219	ఎనిగల్ల రాజరాజేశ్వరి	విజయవాడ
68	100969385	మెండు జి. గణేష్	విజయవాడ
69	102879149	గుంటక సీతా రెడ్డి	విజయవాడ
70	103279713	కిషోర్ రొక్కం	విశాఖపట్నం
71	103024069	చెన్నుపాటి కల్పన	విశాఖపట్నం
72	102905394	కమిడి కిరణ్ కుమార్	విశాఖపట్నం
73	102905219	మొర్చా ఈశ్వరరావు	విశాఖపట్నం
74	102883978	మదగల దేవి	విశాఖపట్నం
75	102816292	మామిడి కావ్య	విశాఖపట్నం
76	102116243	పుదు తవిటి నాయుడు	విశాఖపట్నం
77	101745193	పొచ్చిరాజు రమ	విశాఖపట్నం

షెడ్యూల్ వేలం తేది ముందు వరకు ఉన్న వడ్డీ మరియు చార్జీలుతో పూర్తి బకాయిలు చెల్లించే సౌలభ్యం సంబంధిత రుణగ్రహీతలు/తాకట్టుపెట్టిన వారికి చివరిగా ఒక అవకాశం ఇవ్వడమైనది విఫలమైతే ఈ అభరణాలు వేలం వేయడం జరుగుతుంది. ఒకవేళ వేలం సూచించిన వేలం తేదిలలో పూర్తికాలేకపోయినట్లయితే తదుపరి నోటీసు లేకుండా వేలం తదుపరి 7 రోజులు కొనసాగించబడును. బిడ్ల వేలం మరియు అంగీకారంలో పాల్గొనడం డిసిబి బ్యాంక్ యొక్క స్వంత అభీష్టానుసారం ఉంటుంది.
దయచేసి గమనించవలసింది ఏమనగా వేలం "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్దతి ఆధారం", "ఏది ఏమైనా ఆ పద్దతిగా" మరియు "ఎలాంటి మద్దతు లేకుండా" జరుగును, అభరణాలకు సంబంధించి ఎలాంటి దావాలకు బాధ్యత వహించదు. వేలంలో పాల్గొనుటకు బిడ్డర్‌లు వివరణాత్మక నిబంధనలు & షరతుల కొరకు https://egold.auctiontiger.net చూడండి.

తేది: 16.06.2022

సం/-
అధీకృత అధికారి
డిసిబి బ్యాంక్ లిమిటెడ్